# మనం ఖమ్మం



భద్రాద్రి కొత్తగూడెం-మహబూబాబాద్

శుక్రవారం | 23 | జూన్ | 2023 | పేజీలు : 9




## అమరవీరులకు ఘన నివాళి

### అమరుల కుటుంబాలకు అండగా ప్రభుత్వం

### రాష్ట్ర రవాణా శాఖా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్



**ఖమ్మం, జూన్ 22(మనం బ్యూరో):** రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గురువారం అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఖమ్మం నగరం మయూరి సెంటర్ లోని అమరవీరుల స్మారక స్థూపం వద్ద రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, పోలీస్ కమీషనర్ విష్ణు ఎస్. వారియర్, జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమలరాజ్, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు రావు, నగర మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్ లు ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కౌన్సిల్ హాల్ నందు చేపట్టిన సర్వ సభ్య సమావేశంలో నగర మేయర్ అమరుల సంస్మరణ తీర్మానం ప్రవేశపెట్టగా, సభ్యులందరు ఏకగ్రీవంగా బలపరిచారు. అమరుల ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ, సభలో రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, అమరవీరుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని, వారు చేసిన త్యాగం ప్రజల గుండెల్లో పదిలంగా ఉందన్నారు. ఆత్మ త్యాగాలతో సాధించుకున్న తెలంగాణ స్వరాష్ట్రంలో పాలన పగ్గాలు అందుకున్న ఉద్యమనేత కేసీఆర్ సర్కారు అమరుల కుటుంబాలకు అడుగడుగునా అండగా నిలుస్తూ ఆసరా నిస్తున్నదన్నారు. కలెక్టర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడ్డాక ఒకో శాఖలో సాధించిన ప్రగతి, అభివృద్ధి గురించి ప్రజల్లో వివరిస్తున్నట్లు, ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి అవగాహన కల్గిస్తున్నట్లు తెలిపారు. ఎందరో అమరుల త్యాగఫలం నేటి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రమని ఆయన తెలిపారు. అహింసాయుతంగా రాష్ట్ర సాధనకు అన్ని వర్గాల వారు 2లో..



## సీఎల్పీ నేత భట్టికి పొంగులేటి పరామర్శ

**ఖమ్మం, జూన్ 22(మనం న్యూస్) :** పీపుల్స్ మార్చ్ పాదయాత్ర చేస్తూ వడదెబ్బ కారణంగా అస్వస్థతకు గురైన సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్కను ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి గురువారం పరామర్శించారు. నకిరేకల్ నియోజకవర్గం కేతేపల్లి మండలంలో ఉన్న భట్టిని పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోదరుడు పొంగులేటి ప్రసాద రెడ్డి, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పిడమర్తి రవి, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య లతో కలిసి పరామర్శించారు. ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనారోగ్య బారి నుంచి త్వరగా కోలుకొని పాదయాత్రను తిరిగి కొనసాగించాలని ఈ సందర్భంగా పొంగులేటి ఆకాంక్షించారు.



హైదరాబాద్‌లోని అమరవీరుల స్తూపం వద్ద
ఎంఎల్‌ఏ సండ్ర, ఎంఎల్‌సి తాతా మధుసూదన్

## అమరుల త్యాగఫలమే తెలంగాణ

### – ప్రతి రంగంలో తెలంగాణ అద్భుత ప్రగతి సాధించింది

### – అమరుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుంది

### – ప్రభుత్వ విప్ రేగా కాంతారావు



**భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 22 (మనంప్రతినిధి) :** రాష్ట్ర సాధనలో అమరుల త్యాగాలు మరువలేనివని ప్రభుత్వ విప్ రేగా కాంతారావు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ద ఉత్సవాలలో భాగంగా గురువారం ప్రగతి మైదానంలోని అమరవీరుల స్థూపం వద్ద ఘన నివాళులు అర్పించారు. పూల మాలలు వేసి వారి త్యాగాలను మననం చేసుకున్నారు. రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం ఐ డి ఓ సి కార్యాలయంలో జరిగిన అమరవీరుల సంస్మరణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తొలి, మలి దశ ఉద్యమాల్లో రాష్ట్ర సాధన కోసం ప్రాణాలను లెక్కచేయకుండా అనేక మంది త్యాగధనులు ఉద్యమంలో పాల్గొన్నారని, వారి త్యాగాల ఫలితంగా రాష్ట్రం ఏర్పడిందని ఆయన అన్నారు. 1969 లో ఉవ్వెత్తున వచ్చిన ప్రజా ఉద్యమం తర్వాత తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఆకాంక్ష ప్రజలలో ఉన్నప్పటికీ, దానికి ఒక వేదిక కల్పించి 2001 లో ఉద్యమాన్ని సీఎం కేసీఆర్ ప్రారంభించారని, 14 ఏళ్లపాటు శాంతియుతంగా ఉద్యమ పందాతో ముందుకు తీసుకొని వెళ్లారని ఆయన తెలిపారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో దాదాపు 14 సంవత్సరాల పాటు జరిగిన సుదీర్ఘ పోరాటంలో అన్ని వర్గాల ప్రజలు భాగస్వాములు అయ్యారని, ఎందరో 2లో..

## దశాబ్ది ఉత్సవాల పేరుతో ప్రజాధనం దుర్వినియోగం



**వైరా టౌన్, జూన్ 22 (మనం న్యూస్) :** దశాబ్ది ఉత్సవాల పేరుతో ప్రజాధనం దుర్వినియోగం చేస్తున్నారని కాంగ్రెస్ వైరా నియోజకవర్గ ఇన్చార్జ్ మాలోతు రాందాస్ నాయక్ విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల వేడుకలకు నిరసనగా వైరాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేసీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వైరా పట్టణంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం నిరసన కార్యక్రమాన్ని పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా పోలీసులకు కాంగ్రెస్ పార్టీ నాయకులు మధ్య తోపులాట జరిగింది. అనంతరం రాందాస్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయడంలో విఫలమయ్యారని విమర్శించారు ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగం చేసేందుకు దశాబ్ది ఉత్సవాల పేరుతో వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దాసరి డానియల్, వెంకట నర్సిరెడ్డి, నియోజకవర్గంలోని ఐదు మండలాల అధ్యక్షులు జిల్లా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మల్లిఖార్జున ఖర్గేను కలిసిన రాంమ్మూర్తి నాయక్




**వైరా టౌన్, జూన్ 22(మనం న్యూస్) :** కేంద్ర మాజీ మంత్రి రేణుకా చౌదరి ఆధ్వర్యంలో ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గేను ఢిల్లీలోని ఆయన నివాసంలో గురువారం వైరా నియోజకవర్గ టిపిసిసి సభ్యులు ధరావత్ రాంమ్మూర్తి నాయక్, పలువురు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ ముఖ్య నేతలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మల్లికార్జున ఖర్గే కి పుష్పగుచ్చం అందజేసి, శాలువాతో సన్మానించారు. ఖర్గేను కలిసిన వారిలో సత్తుపల్లి కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్, ఖమ్మం పట్టణ నాయకులు ముస్తఫా, జిల్లా కాంగ్రెస్ నాయకులు నున్నా రామకృష్ణ, ప్రసాద్ ఉన్నారు. ఈ సందర్భంగా వైరా నియోజకవర్గంలోని రాజకీయ పరిణామాలను టిపిసిసి సభ్యులు రాంమ్మూర్తి నాయక్ ఖర్గేకు వివరించారు.

## కొరివి వెంకటరత్నాన్ని సన్మానించిన మాధవిరెడ్డి



**కూసుమంచి, జూన్ 22(మనం న్యూస్) :** టిపిసిసి అధికార ప్రతినిధిగా నియమితులైన ఖమ్మం జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొరివి వెంకటరత్నాన్ని కాంగ్రెస్ రాష్ట్ర నాయకురాలు రామ సహాయం మాధవి రెడ్డి అభినందిస్తూ సన్మానించారు. ఎన్ ఎస్‌యుఐ, యూత్ కాంగ్రెస్ స్థాయినుంచి జిల్లా కాంగ్రెస్ నాయకులుగా వెంకటరత్నం ఎదిగారని, కాంగ్రెస్ పార్టీ కోసం సేవలు అందించారని తెలిపారు. ఆమె సేవలను గుర్తించిన కేంద్ర మాజీ మంత్రివర్యులు రేణుకా చౌదరి కి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమం లో పాలేరు ఎంపీటీసీ శీలం నాగమణి ,లచ్చయ్య, కూసుమంచి మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు బండారుపల్లి శ్రీనివాస రావు ,అద్దంకి చంద్రయ్య చారి, అద్దంకి కోటయ్య చారి, కూసుమంచి మండల కిసాన్ సెల్ ఉపాధ్యక్షుడు బత్తుల అంజయ్య, యువజన కాంగ్రెస్ నాయకుడు తైదల వీరాస్వామి .తదితరులు పాల్గొన్నారు.

## వడదెబ్బతో వృద్ధుడు మృతి



**ఏన్కూరు, జూన్ 22(మనం న్యూస్) :** మండలంలోని జన్నారం కాలనీకి చెందిన దరావత్ రాములు(80) అనే వృద్ధుడు వడదెబ్బకు గురై ఈ నెల 20న మృతిచెందాడు. రాములు జన్నారం గ్రామానికి గతంలో సర్పంచ్‌గా పని చేశారు. రాములు మృతికి పలువురు సంతాపం తెలిపారు.

# ప్రత్యేక తెలంగాణను ఇచ్చిన కాంగ్రెస్‌ని ఆశీర్వదించండి

## టీపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు

**తిరుమలాయపాలెం, జూన్ 22. (మనం న్యూస్):** తిరుమలాయపాలెం మండలం దమ్మాయిగూడెం గ్రామంలో తెలంగాణ మలిదశ ఉద్యమ కారులు, బానోతు రమేష్,పల్లి ఉపేందర్, రవీందర్ ను టీపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణలో నయాం నిజాం దొరను తరిమి కొట్టి సోనియమ్మ కలలు గాన్న బంగారు తెలంగాణను నిర్మించుకుందామని అన్నారు. ప్రజాస్వామ్య బద్ద పాలనకు కృషి చేసి,ప్రతి ఒక్కరు కేసిఆర్ చేసిన మోసాలను పసిగట్టలని గుర్తు చేశారు, రాష్ట్రంలో రానున్నది మంచి రోజులే అని తెలంగాణ మలిదశ ఉద్యమ కారులు అధైర్య పడవద్దు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు ఉన్నం రాజశేఖర్ పోట్ల కిరణ్ లింగయ్య ఎంపీటీసీ పాపా నాయక్ తిమ్మకపేట



గ్రామ కాంగ్రెస్ నాయకులు పత్తి నాగేశ్వరరావు ఎన్ యస్ యు ఐ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు జి.మోహన్ యూత్ కాంగ్రెస్ మండల కో ఆర్డినేటర్ బత్తుల రమేష్ యూత్ కాంగ్రెస్ మండల నాయకులు సుమన్ రాజు చందు వంశీ మరియు తదితరులు పాల్గొన్నారు



## 25న 'రంగులలో కళవో' సినీ సంగీత విభావరి

**ఖమ్మం , జూన్ 22(మనం న్యూస్) :** ఈ నెల 25న ఆదివారం సాయంత్రం 5 గంటల నుండి భక్తరామదాసు కళాక్షేత్రంలో స్వర సుధా మ్యూజిక్ అసోసియేషన్ ఖమ్మం వారి సారథ్యంతో 'రంగులలో కళవో' సినీ సంగీత విభావరి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు అధ్యక్షులు కొమర్రాజు మాధవరావు , ఉపాధ్యక్షులు వి.వి.రెడ్డి , కోశాధికారి పి.జె.వినయ్ కుమార్ , ఆర్గనైజింగ్ కార్యదర్శి వూటుకూరు శ్రీనివాస రావు , ప్రోగ్రాం కన్వీనర్ కె.వి. రమణా రావు , ముఖ్య సలహాదారులు వనం కృష్ణవేణి , గౌర అధ్యక్షులు పారుపల్లి సురేష్ లు తెలిపారు. ముఖ్యఅతిథిగా అడిషనల్ ఏసిపి సుభాష్ చంద్రబోస్ పాల్గొంటారని పేర్కొన్నారు . కే.మాధవరావు అండ్ బృందం వారిచే ఆర్కెస్ట్రా మరియు ప్రత్యేక గాయని గాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొని మధుర గీతాలు ఆలపిస్తారని తెలియజేశారు. కార్యక్రమ వ్యాఖ్యాత కళావాచస్పతి జి. రవిందర్ చే ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకుని పోదిల వెంకటేశ్వర్లు చేతుల మీదుగా ప్రముఖులకు సన్మానం జరుగుతుందన్నారు. సాయంత్రం ఐదు గంటల నుండి మొగిలి ఎంటర్టైన్మెంట్స్ వరిచే కామెడీ స్కిట్స్, చిన్నారుల వినూత్న నృత్యప్రదర్శన ఉంటుందన్నారు. కళాభిమానులు , కళాపోషకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి 26న ధర్నా: సిపిఎం



**తిరుమలాయపాలెం, జూన్ 22 (మనం న్యూస్) :** తిరుమలాయపాలెం మండల కేంద్రంలో సిపిఎం మండల స్థాయి ముఖ్య కార్యకర్తల జనరల్ బాడీ సమావేశం పద్మనాభల సుధాకర్ రావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండి రమేష్ పాల్గొని ప్రసంగించారు. రమేష్ మాట్లాడుతూ తిరుమలాయపాలెం మండలంలో ఇండ్లు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని కొత్తగా పెన్షన్లు మంజూరు చేయాలని భక్తురామరాజు ప్రాజెక్టు లింకు కాలువలు ఏర్పాటు చేయాలని 26వ తారీఖున సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఎమ్మార్వో కార్యాలయం ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ధర్నాను విజయవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎస్.పీబసీరుద్దీన్ సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను నాగేశ్వరరావు ఎర్ర శ్రీనివాసరావు పప్పుల ఉపేందర్ నాగర్ సురేష్ అంగిరేకుల నరసయ్య బింగి ఉపేందర్ రెడ్డి ఎస్ కే యు మామ్ బండారు సైదులు కరుణాకర్ రెడ్డి సత్యనారాయణ ధర్మచారి కొత్తపల్లి దామోదర్ రెడ్డి సతీష్ నర్సుల వెంకటేశు పాల్గొన్నారు



## అమరుల త్యాగాలు చిరస్మరణీయం : ఎంపీడీవో

**ఏన్కూరు, జూన్ 22(మనం న్యూస్):** తెలంగాణ అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని మండల అభివృద్ధి అధికారి బయ్యారపు అశోక్ అన్నారు. గురువారం స్థానిక మండల కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల భాగంగా ఆఖరి రోజు తెలంగాణ అమరవీరుల సంస్కరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ శాఖల అధికారులు రెండు నిమిషాలు మౌనం పాటించి, అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఎంపీడీవో అశోక్ మాట్లాడుతూ.. అమరుల ఆత్మకు శాంతి చేకూరాలని, తెలంగాణ కోసం వారు చేసిన త్యాగాలు చిరస్థాయిగా నిలిచిపోతాయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ కృష్ణ, ఎంఈఓ దుగ్గిరాల జయరాజు, పశు వైద్యాధికారి జి.సుబ్బారావు, ఏపీవో సూరయ్య, మండల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.




## ఖానాపురం ప్రాథమికోన్నత పాఠశాల సమస్యలను పరిష్కరించాలి

### ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు టీ ప్రవీణ్

**ఖమ్మం, జూన్ 22 (మనం న్యూస్) :** ఖమ్మం నగరంలోని ఖానాపురం లో ఉన్నటువంటి ప్రాథమికోన్నత పాఠశాలలో ఎస్ఎఫ్ఐ బృందం సర్వే నిర్వహించింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్ మాట్లాడుతూ ఖానాపురం లో ఉన్నటువంటి ఒకటి నుండి ఏడవ తరగతి వరకు ఉన్నటువంటి ప్రాథమికోన్నత పాఠశాలలో 100 మంది విద్యార్థులు ఉన్నారని, వీరికి ఐదు తరగతి గదులు మాత్రమే ఉన్నాయని తెలిపారు. పెచ్చులు ఊడిన స్లాబులు ఎప్పుడు కూలిపోతాయో తెలియని పరిస్థితి నెలకొందన్నారు. తక్షణమే మంత్రి స్పందించి స్కూలుకు సరిపడా అదనపు గదులను నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు శరత్, ఎస్ సాయి చరణ్ ,మహేష్,వేణు, ఎస్ఎఫ్ఐ మాజీ నాయకులు పవన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ దిష్టి బొమ్మ దగ్ధానికి యత్నం

## కాంగ్రెస్ నాయకులను అడ్డుకున్న పోలీసులు




**మణుగూరు జూన్ 22 (మనం న్యూస్)** : దశాబ్ది ఉత్సవాల పేరుతో రాష్ట్ర ప్రజల ధనాన్ని దుర్వినియోగం చేస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని నిగ్గదీసి అడిగేందుకు పినపాక నియోజకవర్గ కేంద్రమైన మణుగూరు మండలంలో అధ్యక్షులు పీరినాకి నవీన్ అధ్యక్షతన అంబేద్కర్ విగ్రహం ముందు దశాబ్ది దగా కార్యక్రమం పేరుతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కెసిఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేస్తుండగా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో కాంగ్రెస్ నాయకులు తహసిల్దార్ కార్యాలయానికి చేరుకొని కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ కోఆర్డినేటర్ కాటబోయిన నాగేశ్వరరావు,నాయకులు బట్ట విజయ గాంధీ, పోలేబోయినా శ్రీవాణి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ ప్రజల పాలిట రావణాసురుడిగా మారినారన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలు,కేజీ నుండి పీజీ ఉచిత నిర్బంధ విద్య, ఫీజు రియంబర్స్మెంట్ ,ఇంటికో ఉద్యోగం, నిరుద్యోగ భృతి,పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు,దళిత కుటుంబాలకు మూడెకరాల భూమి,దళిత ముఖ్యమంత్రి,పోడు భూములకు పట్టాలు.రైతు రుణమాఫీ,12 శాతం ముస్లిం రిజర్వేషన్లు,12 శాతం గిరిజన రిజర్వేషన్లు. మొదలైనవి ఇచ్చిన హామీలు ఏమైనాయని ప్రశ్నించారు. దశాబ్ది ఉత్సవాల పేరుతో బిఆర్ఎస్ నాయకులు పార్టీ ప్రచారం చేసుకుంటున్నారని విమర్శించారు. రాబోయే కాలంలో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పినపాక అధ్యక్షులు రామనాథం, కరకాగూడెం అధ్యక్షులు ఇక్బాలహుస్సేన్, అశ్వాపురం అధ్యక్షులు బిక్షమయ్య, బట్టుపల్లి సర్పంచ్ నాగేశ్వరావు,కేశవరెడ్డి బీసీ సెల్ అధ్యక్షులు సత్యనారాయణ, మైనార్టీ అధ్యక్షులు లతీఫ్, మాజీ ఎంపీటీసీ లక్ష్మణ్, ఉపాధ్యక్షులు మాధవరావు, బోడ రమేష్,సుగుణ,మధు శివ,మాదారసాహెబ్,వెంకటేష్ , సీనియర్ నాయకులు,మహిళా నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.

# వలస ఆదివాసీ గ్రామంలో హెల్త్ క్యాంప్



**ములకలపల్లి, జూన్ 22(మనం న్యూస్):** మంగపేట ఆరోగ్య కేంద్రం పరిధిలోగల తిమ్మంపేట సబ్ సెంటర్ పరిధి చలమన్న నగర్ గ్రామంలో వైద్యాధికారి డాక్టర్ సాయి కళ్యాణ్ ఆధ్వర్యంలో గురువారం హెల్త్ క్యాంప్ నిర్వహించారు. హెల్త్ కాంప్ లో మొత్తం 110 మంది రోగులను పరీక్షించగా అందులో 15 మంది జ్వర పీడితులు వున్నట్లు గుర్తించి వారికి వైద్య సహాయం అందించడం జరిగింది .జలుబు మరియు ఇతరత్రా సమస్యలున్న మరో 100 మందికి వైద్యం సహాయం అందించి మందులు యిచ్చారు. ప్రస్తుతం వర్షాలు రాబోతున్న సమయం కనుక ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ఇంటి పరిసరాలు నీటి నిల్వలు లేకుండా శుభ్రంగా ఉంచుకోవాలని, పరిశుభ్రమైన త్రాగునీరు వాడాలని, కాచి చల్లార్చిన నీరు త్రాగటం ప్రస్తుతం సురక్షితమని ప్రజలకు తగు సూచనలు చేశారు. ఈ క్యాంపులో డాక్టర్ సాయి కళ్యాణ్, హెల్త్ సూపర్వైజర్ శ్రీకృష్ణ, హెల్త్ అసిస్టెంట్ హనుమంతరావు, ఎంఎల్హెచ్పి దేవి కిషోరీ, ఏఎన్ఎం రమాదేవి మరియు ఆశాలు పాల్గొన్నారు.

# విశ్వనాథం భౌతిక కాయాన్ని సందర్శించిన జారే ఆదినారాయణ



**దమ్మపేట, జూన్ 22(మనం న్యూస్) :** దమ్మపేట లో గుండెపోటుతో మరణించిన గుత్తా విశ్వనాథం భౌతిక కాయాన్ని పొంగులేటి వర్గం నాయకులు జారె ఆదినారాయణ సందర్శించి ని వా ళు ల ర్పిం చా రు. అనంతరం నాయుడుపేట గ్రామంలో, దొడ్డా మాధవరావు, శేషగిరిరావు మాతృమూర్తి దొడ్డా వెంకమ్మ హఠాత్తుగా మరణించగా వారి భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జారే వెంట చిన్న శెట్టి యుగంధర్ పర్వతనేని ప్రసాద్ చామర్తి గోపీ శాస్త్రి , సుగసాని శ్రీధర్ బాబు ప్రవీణ్ , చిన్న శెట్టి మధు ,జట్టి వెంకటేశ్వరరావు నాగేంద్ర , దొడ్డా భాస్కరరావు చల్లగుండ్ల చెన్నకేశవ రావు పర్వతనేని ప్రభాకర్ రావు దొండపాటి రామారావు మాదల పెద్ద చెన్నారావు బొంతు రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఒంటి కాలు గుట్ట దాటి.. బెడం మల్లన్న ను ...

# దర్శించుకున్న కాలినడక భక్త బృందం..

## మూడు రోజులు కాలినడక లో ప్రయాణం...

## కొండలు దిగి క్షేమంగా స్వగ్రామాలకు చేరిన భక్తులు..





**కరకగూడెం, జూన్ 22 (మనం న్యూస్):** ఛత్తీస్ఘడ్ రాష్ట్ర సరిహద్దులోని దట్టమైన అడవులు కొండలు గుహలలో వేంచేసి ఉన్న బెడం మల్లన్న అపర పరమశివుడు గుహను, దేవాలయం ను బట్టుపల్లి గ్రామానికి చెందిన ఎగడ్డి భాస్కర్ వెంకటాపురం చుట్టుపక్కల గ్రామాలకు చెందిన 25 మంది భక్తులు కాలినడకన వెళ్లి స్వామి వారిని దర్శనం చేసుకున్నారు. వివిధ గ్రామాలు కు చెందిన సుమారు 25 మంది భక్తులు లలో ఆరుగురు మహిళా భక్తులు కూడా ఉన్నారు. వెంకటాపురం మీదగా బెడం మల్ల న్న గుహల వరకు సుమారు యాభై కిలోమీటర్లు కాలినడక న మల్లన్న పరమశివుడిని దర్శించుకున్నారు. శనివారం బయలుదేరి వెళ్లి కొండలపై ఉన్న పాము నూరు నిర్జన గ్రామం లో రాత్రి బస చేశారు. మరుసటి రోజు ఉదయం ఆదివారం స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహించి, తిరుగు ప్రయాణం లో మల్లన్న గుహ నుండి 16 కిలోమీటర్ల దూరం లోని పామునూరు గ్రామంలో, ఆదివారం రాత్రి నిద్రచేశారు. సోమవారం ఉదయం కొండలు దిగి సాహస కాలి నడక భక్త ముగించుకొని. వెంకటాపురం క్షేమంగా వారి స్వగ్రామాలకు చేరుకున్నారు. సాహస కాలినడక బృందం మూడు రోజులు సరిపడే నిత్యవసర వస్తువులు, మెడిసిన్స్, సెల్ఫోన్ ఛార్జింగ్ బ్యాటరీలు, వాటర్ ఇతర ఫాస్ట్ ఫుడ్ తదితర నిత్యవసర వస్తువులను వారి వెంట తీసుకువెళ్లారు. సుమారు 50 కిలో మీటర్ల దూరం కొండలలో నడిచి క్షేమంగా మూడు రోజుల తర్వాత స్వగ్రామాలు చేరుకోవడంతో, బంధుమిత్రులు వారికి స్వాగతం పలికి, అనుభవాలను తెలుసుకున్నారు. కోరిన కోరికలు తీర్చే బెడం మల్లన్న అపర పరమశివుడి మహత్యం అని, బెడం బృంద తెలిపింది. స్వామివారి ప్రసాదాలను ఇరుగుపొరుగు వారికి పంచిపెట్టి, తమ అనుభవాలను మనం తెలుగు దినపత్రిక తో పంచుకున్నారు.

# హాస్టల్ విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు



**దమ్మపేట, జూన్ 22(మనం న్యూస్) :** మండలంలోని పార్కిల్ గండి బాలుర హాస్టల్లో పట్వారి గూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో అరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఇందులో భాగంగా జ్వరం కేసులు నమోదు చేశారు. అలాగే చిరు వ్యాధులు, జలుబు, దగ్గు ఉన్నవారికి చికిత్స అందించారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని విద్యార్థులకు సూచించారు. ప్లాంటర్ వాటర్ మాత్రమే వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ దివాకర్ సి హెచ్ ఓ హెచ్ ఈ ఓ హెచ్ ఎస్ బసురుద్దీన్ హాస్టల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నవోదయ ఎంట్రన్స్ పరీక్ష లో సత్తా చాటిన ఎక్సెలెంట్ బాషా హై స్కూల్ విద్యార్థి



**పినపాక, జూన్ 22(మనం న్యూస్ ):** నవోదయ లో సీటు సాధించి సత్తా చాటిన ఎక్సెలెంట్ బాషా హై స్కూల్ విద్యార్థి సలౌంద్ర కోశల్ యాదవ్.తెలంగాణ ప్రభుత్వం ఉమ్మడి జిల్లా లో ఏప్రిల్ లో నిర్వహించిన నవోదయ ప్రవేశ పరీక్ష లో పినపాక మండలం లో గల ఎక్సెలెంట్ బాషా హై స్కూల్ నుండి విద్యార్థి సాలంద్ర కోశల్ యాదవ్ సాలంద్ర మహేందర్ దీపికా దంపతుల కుమారుడు 6వ తరగతి కి ప్రవేశ పరీక్ష నవోదయ లో సీట్ సాధించడం జరిగింది.సీటు సాధించినందుకు విద్యార్థి ని పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు అభినందిస్తూ సత్కరించింది.మారుమూల ఏజెన్సీ ప్రాంతం లో నాణ్యమైన విద్యను అందిస్తూ, ఇంతటి ఘన విజయాన్ని సాధించారని ఎక్సెలెంట్ విద్య సంస్థల చైర్మన్ ఎండీ యూసుఫ్ షరీఫ్ అన్నారు.భవిష్యత్ లో మరింత గా కృషి చేసి ఉన్నత శిఖరాలకు ఎదగాలని విద్యార్థిని సత్కరించారు.. తల్లిదండ్రులు పాఠశాల యాజమాన్యానికి, మరియు మరియు మరియు ఉపాధ్యాయ బృందానికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్స్ ఎండీ ఖాదర్, ఎండి యాకుబ్ షరీఫ్, బండారు నరేంద్ర, ముక్కు నర్సారెడ్డి, ప్రిన్సిపాల్ అంకం సురేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి



**దమ్మపేట, జూన్ 22(మనం న్యూస్) :** గ్రామ పంచాయతీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఏఐటీయూసీ అనుబంధ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఎంపిఓకు, గ్రామ కార్యదర్శికి వినతిపత్రం అందించారు. ఈ నెల 24న కలెక్టరేట్ ఎదుట జరిగే ధర్నాను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు పందేటి చెన్నారావు, ప్రభాకర్, గొర్రెపాటి బసవయ్య ,అన్నవరం నాగమణి ,జేమ్స్ తదితర 31 మంది గ్రామ పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

# లీగల్ సెల్ ఆధ్వర్యంలో జూనియర్ కళాశాలల తనిఖీ

**మణుగూరు, జూన్ 22 (మనం న్యూస్) :** జిల్లా లీగల్ ఎయిడ్ అథారిటీ సూచనల మేరకు గురువారం. మణుగూరు మండల లీగల్ ఎయిడ్ అథారిటీ చైర్మన్, మెజిస్ట్రేట్ ఎం వెంకటేశ్వర్లు సబ్ డివిజన్ లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలను తనిఖీ చేశారు. ఇందులో బాగంగా కళాశాలల్లో విద్యార్థి, విధ్యార్థిణిల సంఖ్య, క్లాస్ రూంల నిర్వహణ, విద్యార్థులకు ముఖ్యంగా మంచి నీటి వసతి, బాత్రుంల సౌకర్యంలతో పాటు ఇతర మౌలిక వసతులు ఏర్పాట్లను పరిశీలించారు. తొలుత మణుగూరు ప్రభుత్వ కళాశాలను సందర్శించిన చైర్మన్, మెజిస్ట్రేట్ వెంకటేశ్వర్లు కళాశాల తరగతి గదులు, ఆఫీస్ కార్యాలయాల కారిడర్ కుంగి పోయిన బార అసోసియేషన్ విషయాన్ని గుర్తించారు. అనంతరం విద్యార్థిణి, విద్యార్థుల కోసం నిర్మించిన బాత్రుంలను పరిశీలించారు. బాత్రుంలు కేవలం టి యు డబ్ల్యూ ఐ (యు యు) బి కే టి డి ఎం విద్యార్థిణిల కోసమే నిర్మించారని, విద్యార్థులకు బాత్రుంలు నిర్మించలేదని సిబ్బంది పేర్కొన్నారు. విద్యార్థిణిల కోసం నిర్మించి బాత్రూమ్ లు కూడా నిర్వహణ లేకపోవడంతో అధ్వాన్నంగా ఉండడమే కాకా కొన్ని బాత్రుంలకు తలుపులు కూడా లేకపోవడం గమనించారు. వెంటనే బాత్రుంలను శుభ్రం చేయించి తలుపులు బిగించాలని కళాశాల సిబ్బందికి సూచించారు. బాలురు ఇప్పటికి మల, మూత్రల విసర్జనకు బహిరంగ ప్రదేశాలకు వెళ్లాల్సిన పరిస్థితిని గమనించి



వెంటనే వారికి కూడా బాత్రంల నిర్మాణం చేపట్టేల చర్యలు తీస. కోవాలని సూచించారు. అనంతరం అశ్వాపురం, పినపాక ప్రభుత్వ జూనియర్ కళాశాలలను తనిఖీ చేశారు. ఆయా కళాశాలల్లోని ఐ ఎన్ ఐ ట్రేడ్ యూనిట్ మౌళిక ఏర్పాట్లు అంతంత మాత్రంగానే ఉండడంతో వారిని సైతం విద్యార్థులకు అసౌకర్యం కలగకుండ వెంటనే తగిన చర్యలు తీస కోవాలని సూచించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు మేదమెట్ల శ్రీనివాస్, లీగల్ ఎయిడ్ కౌన్సిల్ కవిత, న్యాయవాద లు కుర్మ విజయరావు, కందిమళ్ళ నర్సింహారావు, రామ్మోహన్రావు, పోశం భాస్కర్, శైలజ, వాసవీ, సర్వేశ్వరరావు, రుద్ర, వెంకట్, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు..

### ఇంటిని కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని

# ఒంటరి మహిళ ఆవేదన

### – బాధితురాలుకు న్యాయం జరగాలిః సిపిఐ మహిళా సమాఖ్య

**భద్రాద్రి కొత్తగూడెం జూన్ 22 (మనంప్రతినిధి) :** తనకు సర్వహక్కుగల ఇంటిని కబ్జా చేసేందుకు ఒంటరిగా ఉన్న మహిళను వేధిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సీపీఐ పార్టీ ఎన్.ఎఫ్.ఐ.డబ్ల్యూ మహిళ సమాఖ్య నాయకురాలు కరిష రత్నకుమారి గురువారం డిమాండ్ చేశారు. బాధితురాలు బొల్లప్రగడ వీర వెంకట భాను శ్రీ తెలిపిన వివరాల ప్రకారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం విద్యానగర్ పంచాయతీ లో గల ఇంటి నెంబర్ 3-2-186/2 ను కబ్జా చేసేందుకు తన పక్క ఇంటివారు మానసికంగా వేధిస్తున్నారని స్థానిక పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేశామని బాధితురాలు తెలిపారు. బాధిత మహిళ తండ్రి చిన్నప్పుడే మరణించడంతో వారి అమ్మ మణిక్యాంబ , పెద్దమ్మ ప్రహరాజు మంగళాంబలు తనను పెంచారని వారు కూడా మధ్యలోనే కాలం చెల్లించారని బాధితురాలు ఆవేదన వ్యక్తంచేశారు. 2002 నుండి 2014 వరకు తన తల్లి పేర ఉన్న ఇంటికి పన్నులు చెల్లిస్తున్నామని వారి మరణానంతరం బాధిత వరుసత్వ మహిళ పేరుపై ఇంటి పన్ను మార్చడమైందని ఆనాటి నుండి నేటి వరకు బాధితురాలు పన్ను చెల్లిస్తున్నామని తెలిపారు. కుటుంబ పెద్దలు మరణించిన తరువాత ఒంటరిగా ఉన్న తనను పక్క ఇంటి వారు చెబియ్యం రామకృష్ణ ప్రసాద్ శాస్త్రి , పవన్ , రాహుల్ కుటుంబ సభ్యులు తన ఇంటిని వారికే అమ్మాలని లేకుంటేని సంగతి చూస్తామంటూ వేధింపులకు పాల్పడుతూ ఇబ్బందులు పెట్టేవారని ఆరోపించారు. వారి వేధింపులు తాళలేక తన బాబాయ్ దగ్గర ఉంటున్నానని అన్నారు. ప్రతి నెల ఇంటికి వచ్చి శుభ్రం చేసుకుంటూ , ప్రతి సంవత్సరం ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇంటి పన్నును చెల్లిస్తూ , కరెంట్ బిల్లు కూడా చెల్లిస్తున్నని అన్నారు. పక్కన ఉండే వారి బెదిరింపులు రోజురోజుకు ఎక్కువ అవుతున్నాయని బాధిత మహిళ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంలో స్థానిక పోలీస్ స్టేషన్లో పిర్యాదు కూడా చేశామని ఆమె తెలిపారు. తన తల్లి జ్ఞాపకాలను ఆ ఇంట్లోనే చూసుకుంటూ జీవిస్తున్నానని నా తల్లి వస్తువులు వంట సామాన్లు మంచాలు బీరువాలు అన్ని ఇంట్లోనో ఉంచామని తెలిపారు. అయినప్పటికీ పక్క



ఇంటివారు రాజకీయ అండదండలతో నాకు ఎవరు లేరని అన్న తమ్ముళ్ల అందదండలు లేవని హక్కు గల నా ఇంటికి తాళం వేసి అటుపైపుగా వస్తే ని మరణం తథ్యం అంటూ బెదిరింపులకు పాల్పడుతున్నారని బాధిత మహిళ కన్నీరుమున్నీరుగా విలపించారు. స్థానిక పంచాయతీ అధికారులు , ప్రజాప్రతినిధులు బాధిత మహిళ వద్ద ఉన్న ఆధారాలు చూసి ఈ ఇంటికి హక్కుదారులు తానే అని చెప్పిన గాని పోలీస్ అధికారులదే తుది నిర్ణయం అంటూ తన ఇంటికి తాళం వేసి మరి బెదిరిస్తున్నారని మహిళ ఆరోపించారు.బాధితురాలికి న్యాయం జరగాలి ఎన్.ఎఫ్.ఐ.డబ్ల్యూ నాయకురాలు కరిష రత్నకుమారిఇల్లు కబ్జా చేసేందుకు మహిళను వేధించడం సరైనది కాదని ఎన్. ఎఫ్.ఐ.డబ్ల్యూ జిల్లా నాయకురాలు కరిష రత్న కుమారి అన్నారు., బాధిత మహిళను పరామర్శించి ఆమెకు భరోసా ఇచ్చారు. బాధిత మహిళకు న్యాయం జరిగే వరకు కొత్తగూడెం మహిళా సమాఖ్య అండగా ఉంటుందని తెలిపారు. అన్ని ఆధారాలతో పాటు ఇప్పటికి ఆ ఇంట్లో బాధిత మహిళ వస్తువులతో పాటు తన కుటుంబం జ్ఞాపకాల చిత్రపటాలు ఉన్నాయని అన్నారు. పంచాయతీ కార్యాలయంలో కూడా తన పేరుపై ఇల్లు ఉందని చుట్టుపక్కల వారు కూడా బాధిత పక్షానే న్యాయం మాట్లాడుతున్నారని తెలిపారు. ఒంటరిగా ఉన్న బాధిత మహిళను బెదిరించి వేదిస్తున్న వారి విషయం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లాడమే కాకుండా బాధిత మహిళకు న్యాయం జరిగే వరకు పోరాడతామని హెచ్చరించారు.

## హత్య కేసులో నిందితునికి జీవిత ఖైదు

**కరకగూడెం జూన్ 22(మనం న్యూస్):** కరకగూడెం పోలీస్ స్టేషన్ పరిధిలో గల కౌలూరు కు చెందిన పరిష్క అర్జున్ ది 31.08.2019 న మలకం లక్ష్మణ్, విజయ్ కుమార్ అను వ్యక్తులపై కత్తితో దాడి చేయగా, మలకం లక్ష్మణ్ అదే రోజు మృతి చెందాడు. కరకగూడెం పోలీస్ స్టేషన్ నందు క్రైం నెంబర్ :39/2019 యు/ సెక్షన్ 302, 307 ఐపిసి సెక్షన్ల ప్రకారం కేసు నమోదు చేశారు. అప్పటి కరకగూడెం ఎస్ఐ ఈ.రాజ్ కుమార్ కేసు నమోదు చేయగా, అప్పటి ఏడూళ్ళ బయ్యారం సీఐ డీ. రమేష్ కేసు దర్యాప్తు చేశారు. జిల్లా ప్రిన్సిపల్ అండ్ డిస్ట్రిక్ట్ సెషన్ జడ్జ్ కోర్టు నందు వాదోపవాదనలు అనంతరం న్యాయమూర్తి వసంత్ పాటిల్ గురువారం ముద్దాయి పరిష్క అర్జున్ కు జీవిత ఖైదు, ఐదు సంవత్సరాల జైలు శిక్ష, రూ.2,000 జరిమానా విధించారు. పిపి రాధాకృష్ణమూర్తి కేసు వాదించగా ఏడుళ్ల బయ్యారం సీఐ బి. రాజగోపాల్ ఆధ్వర్యంలో సిడిఓ లాల్ సాహెబ్ హెచ్ సి, కె. వినోద్ పోలీసులు కేసును ముందుకు నడిపించారు.

## ప్రైవేట్ పాఠశాలల దోపిడీని అరికట్టాలి : ఏఐఎస్ఎఫ్



**భద్రాచలం, జూన్ 22(మనం న్యూస్):** భద్రాచలం పట్టణంలో కార్పొరేట్ ముసుగులో ఉన్న ప్రైవేట్ పాఠశాలలు తల్లిదండ్రులు విద్యార్థుల నుంచి బహిరంగ దోపిడీ చేస్తున్నారని,ప్రైవేట్ పాఠశాలలు పాఠ్యపుస్తకాలు ,దుస్తులు అమ్మకాలు పెట్టి తల్లిదండ్రుల జేబులకు చిల్లు పెడుతున్నారని ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ నాయకులు మా రెడ్డి గణేష్ ఆరోపించారు..అదేవిధంగా విద్యాశాఖ నిబంధనలకు వ్యతిరేకంగా అడ్మిషన్ ఫీజు వివిధ కారణాలతో అధిక ఫీజులు చేస్తున్న కార్పొరేట్ ప్రైవేటు విద్యాసంస్థలపై విద్యాశాఖ అధికారి చర్యలు తీసుకోవాలని, ఫిట్నెస్ లేకుండా బస్సులు నడుపుతూ నిరంతరం భయం గుప్పెట్లో తల్లితండ్రులను ఉంచుతున్న, కార్పొరేట్ స్కూలుపై చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ అధికారులను కోరారు..ఈ ప్రకటన విడుదల చేసిన వారిలో నానిపల్లి ప్రమోద్. తిరుమలరావు. భాను ప్రకాష్ .రమేష్ .తదితరులు ఉన్నారు.

## కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేసిన కాంగ్రెస్ నాయకులు

**పినపాక, జూన్ 22(మనం న్యూస్) :** దశాబ్ది ఉత్సవాల పేరుతో బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తోందంటూ టిపిసిసి సభ్యులు బుడగం శ్రీనివాస్ ఆధ్వర్యంలో 10 తలల కెసిఆర్ దిష్టిబొమ్మను స్థానిక కొత్త మార్కెట్ సెంటర్ నందు దహనం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు చింతరేల రవికుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అడబాల వెంకటేశ్వరరావు,భోగాల శ్రీనివాసరెడ్డి,బంధం శ్రీనివాస్ గౌడ్, దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ అధ్యక్షులు లంక శ్రీనివాసరావు,బైరెడ్డి సీతారామరావు, తోటమల్ల సంగీతరావు,చర్ల మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఆవుల విజయభాస్కర్ రెడ్డి,సరెళ్ళ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.




## వరి నారుమళ్లను పరిశీలించిన ఆత్మ బి.టి.ఎం

**పినపాక, జూన్ 22(మనం న్యూస్ ):** పినపాక మండలం ఈ. బయ్యారం గ్రామంలో గురువారం బయ్యారం కస్టర్ ఇంచార్జ్ ఎం. రవి కుమార్ పర్యటించారు. గ్రామంలోని నారుమళ్ళను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు విత్తనాలు జల్లేటప్పుడు వర్షపాతం 60 శాతం చూసుకోవాలి, 60 శాతం వర్షపాతం నమోదైన తర్వాత భూమిలో వేడి తగ్గిన తర్వాత , నారుమళ్లలో వర్షపు నీరు నిల్వ ఉండకుండా చదనం చేసుకుని విత్తనాలు పోసుకోవాలి. పొడి దిక్కులో విత్తనాలు వెయ్యవద్దన్నారు. వరి సాగు చేస్తున్న రైతులు విత్తనశుద్ధి చేసుకోవాలని అన్నారు. కిలో తడి విత్తనానికి ఒక గ్రాము కార్బెండిజం , కిలో పొడి విత్తనానికి మూడు గ్రాముల కార్బెండిజం లీటర్ నీటికి కలిపి విత్తన శుద్ధి చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో రైతులు గీద కొండయ్య, గంగిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి,వంశీ తదితరులు పాల్గొన్నారు.



## అమరవీరుల స్థూపానికి నివాళులర్పించిన సిపిఐ కౌన్సిలర్లు

**భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 22 (మనంప్రతినిధి) :** తెలంగాణ దశాబ్ది ఉత్సవాల కార్యక్రమంలో భాగంగా బస్టాండ్ సెంటర్లో ఉన్న అమరవీరుల స్థూపానికి సిపిఐ పక్ష కౌన్సిలర్లు గురువారం పూలమాలలు వేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు . ఈ సందర్భంగా సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వై శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ఆనాడు తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో పశువులు బాసిన 4 వేల 5 వందల మంది కమ్యూనిస్టు వీర కిశోరాలకు, మరియు తెలంగాణ సాధన కోసం తొలి దశ మలిదశ ఉద్యమాలలో అశువులు బాసిన కొత్తగూడెం రాంచందర్, దస్తగిరి అమరవీరులకు జోహార్లు అర్పిస్తూ, వారి ఆశయాల సాధనలో భాగంగా తెలంగాణ ప్రజల కలలు సహకారం కోసం కృషి సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పక్ష కౌన్సిలర్లు కంచర్ల జమలయ్య, భూక్య శ్రీనివాస్, బోయిన విజయ్ కుమార్, మునిగడప పద్మజ ,నేరెళ్ల సమైక్య, మాచర్ల రాజకుమారి ఏఐటిసి పట్టణ నాయకులు పిడుగు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ అమరులకు మున్సిపల్ పాలకవర్గం ఘననివాళి



**భద్రాద్రి కొత్తగూడెం జూన్ 22 (మనంప్రతినిధి):** తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల ముగింపు సందర్భంగా కొత్తగూడెం పురపాలక కౌన్సిల్ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర సాధన కోసం వీరోచితంగా పోరాడి అమరులైన వారి త్యాగాలను స్మరించుకొని వారికి శ్రద్ధాంజలి ఘటించి, అమరుల స్మృతి లో రెండు నిముషాలు మౌనం పాటించి అమరులకు సంస్మరణ తీర్మానం చేసారు. ఈ దశాబ్ది ఉస్తవాల ముగింపు సధర్బంగా మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన ఆరు దశాబ్దాలపాటు తొలి, మలి దశల్లో సాగిన పోరాటం త్యాగ పూరితమైనదని, చరిత్రాత్మకమైనదని, ఉద్యమ కారులు అణిచివేతను, హింసను లెక్క చేయకుండా అహింసయుతంగా, శాంతియుత పంథాలో యువకులు, విద్యార్థులు, పౌరులు, ఆత్మ బలిదానాలు చేసి వీరోచితంగా పోరాడి స్వరాష్ట్ర సాదన కోసం సమర్పణం చేసిన అమరులు మనందరికి చిరస్మరణీయులని, వారి త్యాగ ఫలమే తెలంగాణ రాష్ట్రం ఏర్పదిందని, తెలంగాణ రాష్ట్రం నేడు రాష్ట్రం సాదిస్తున్న ఉజ్వల ప్రగతిలో వారి త్యాగం దేదిప్యమానమై ప్రతిపలిస్తున్నదని తెలిపారు. ఈ ముగింపు సమావేశ కార్యక్రమములో మున్సిపల్ కమిషనర్ జి.రఘు, వార్డు కౌన్సిలర్స్, కొ – ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ మేనేజర్, టి.పి.యస్ , మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# పదేళ్లలో కెసిఆర్ చేసిందేమీ లేదు

## –తీసుకుంటే ప్రజలే చెప్పుకునే వాళ్ళు కదా
## మరి దశాబ్ది ఉత్సవాలు ఎందుకు? : కాంగ్రెస్

**మధిర, జూన్ 22 (మనం న్యూస్):** దశాబ్ది ఉత్సవాల పేరుతో ప్రజా ధనం ని దుర్వినియోగం చేస్తునందుకు నిరసనగా మధిర నియోజకవర్గ కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు ముఖ్యమంత్రి కేసీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. నిరసన ర్యాలీ నిర్వహించి మధిర తాసిల్దార్ కి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూరాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ కెసిఆర్ నాయకత్వంలో ఏం అభివృద్ధి చేసిందని దశాబ్ది ఉత్సవాలు నిర్వహిస్తున్నారని అన్నారు. బీ ఆర్ ఎస్ ప్రభుత్వం ప్రజా ధనాన్ని వృధా చేస్తూ, తెలంగాణ వచ్చి పదేళ్లు పూర్తవకముందే, ఎలక్షన్లను దృష్టిలో ఉంచుకొని తెలంగాణ ఏర్పడ్డ తొమ్మిదేళ్లకే బిఆర్ఎస్ పార్టీ తన రాజకీయ లబ్దికోసం దశాబ్ది ఉత్సవాలంటూ ఆర్భాటంగా పలు కార్యక్రమాలు చేపట్టింది, ఈ తొమ్మిది ఏళ్ల పాలన లో తెలంగాణ ప్రజలకు బిఆర్ఎస్ ఒరగబెట్టిందేమీలేదు అని కేజీ నుంచి పీజీ ఉచిత నిర్బంధ విద్య,ఫీజ్ రీయంబర్స్ మెంట్,ఇంటికో ఉద్యోగం, నిరుద్యోగ భృతి,పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు,దళిత కుటుంబాలకు మూడు ఎకరాల భూమి,పోడు భూములకు పట్టాలు,రైతు రుణ మాఫీ, 12 శాతం ముస్లిం రిజర్వేషన్లు, 12 శాతం గిరిజన రిజర్వేషన్లు,ధరణి పేరుతో పేద ప్రజల భూములు గుంజుకుంటున్నా బీ ఆర్ ఎస్ ప్రభుత్వం పేదలను నట్టేట ముంచారు అని తెలంగాణ లో బాగుపడ్డ ఏకైన కుటుంబం కల్వకుంట్ల కుటుంబం అని మీ ప్రభుత్వానికి వచ్చే ఎన్నికల్లో ప్రజలే బుద్ది చెబుతారు అని అన్నారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చావా వేణు, మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్, మధిర



పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మిరియాల వెంకటరమణ గుప్తా, ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, బండారు నరసింహారావు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు దారా బాలరాజు, మున్సిపాలిటీ కౌన్సిలర్ కోనాధని కుమార్, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు తుమాటి నవీన్ రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అద్దంకి రవికుమార్, మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు దుంప వెంకటేశ్వర రెడ్డి, మండల ఐఎన్టియుసి అధ్యక్షుడు కోరంపల్లి చంటి, సేవాదళ్ అధ్యక్షుడు ఆదూరి శ్రీనివాస్, సర్పంచ్ మదార్ సాహెబ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్నాటి రామారావు, పారుపల్లి విజయ్ కుమార్, బొమ్మ కంటి హరిబాబు, సోషల్ మీడియా కోఆర్డినేటర్ షేక్ జహంగీర్, పట్టణ ఐఎన్టియుసి అధ్యక్షుడు షేక్ బాజీ, డివిజన్ కమిటీ అధ్యక్షులు మాగం ప్రసాద్, బొల్లెద్దు రాజేంద్ర, మోదుగు బాబు, మైలవరపు చక్రి, ఆదిమూలం శ్రీనివాసరావు, మహమ్మద్ రహీం, కరిముల్లా, కృష్ణారావు, పుట్ట పుల్లారావు, మొదలవారు పాల్గొన్నారు.

# సుంకర శ్రీహర్ష మృతికి ప్రముఖులు నివాళులు...



**వైరా టౌన్, జూన్ 22(మనం న్యూస్) :** సిపిఐ(ఎం) పార్టీ జిల్లా కమిటీ సభ్యులు, వైరా పట్టణ కార్యదర్శి సుంకర సుధాకర్ తనయుడు సుంకర శ్రీహర్ష(29) జూన్ 8వ తేదీన గుండెపోటుతో అకస్మాత్తుగా మరణించారు. గురువారం వైరా మండలం కొష్టాల గ్రామంలోని వారి స్వగృహం నందు దశ దిన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు, పాలడుగు భాస్కర్, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు, సిఐటియు రాష్ట్ర నాయకులు మధు అమరజీవి సుంకర శ్రీహర్ష చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వీరితోపాటు సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొంతు రాంబాబు, భుక్యా వీరభద్రం, మాచర్ల భారతి, కళ్యాణం వెంకటేశ్వరరావు, మాదినేని రమేష్, జిల్లా కమిటీ సభ్యులు



తాళ్లపల్లి కృష్ణ, మెరుగు సత్యనారాయణ, పిన్నిటీ రమ్యా, మండల కార్యదర్శులు తోట నాగేశ్వరరావు, చెరుకుపల్లి కుటుంబరావు, దొంతెబోయిన నాగేశ్వరరావు, దొంగల తిరుపతిరావు, గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు బానోత్ బాలాజీ, మధు విద్యాసంస్థల కార్యదర్శి మల్లెంపాటి వీరభద్రరావు , మధిర ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పాగి బాలస్వామి, మద్దెల ప్రసాదరావు, విలేకరులు పులి కృష్ణార్జునరావు, కొత్త వెంకటేశ్వరరావు, నవతెలంగాణ సిబ్బంది తాల్లూరి నాగేశ్వరరావు, సిపిఎం సీనియర్ నాయకులు కొప్పుల కృష్ణయ్య, పారుపల్లి కృష్ణారావు, కొణిదన కోటేశ్వరరావు, తూము సుధాకర్ నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

# ఘనంగా అమరవీరుల సంస్మరణ దినోత్సవం..



**అన్నపురెడ్డిపల్లి జూన్ 22( మనం న్యూస్):** అమరవీరుల ఆశయ సాధనతోనే తెలగాణ సాధ్యమైందని ప్రజాప్రతినిధులు, అధికారులు స్పష్టం చేశారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆమరవీరుల సంస్మరణ సభలో ఎంపీపీ సున్నం లలిత పాల్గొని, అమరవీరులకు నివాలర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో ఎందరో యువకులు అమరులైనారని, వారి ఆశయసాధనకు మనమంతా కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అన్నపూర్ణ, తహసిల్దార్ భద్రకాళి, వైస్ ఎంపీపీ మావిడిపల్లి రామారావు , ఎంపీటీసీలు, అధికారులు, మండల పరిషత్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఫోక్సో కేసులో వ్యక్తికి కఠిన కారాగార శిక్ష జరిమానా

**భద్రాద్రి కొత్తగూడెం జూన్ 22 (మనంప్రతినిధి) :** ఫోక్సో కేసులో వ్యక్తికి కఠిన కారాగార శిక్ష విదిస్తూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మొదటి అదనపు జిల్లా జడ్జి (పోక్సో స్పెషల్ జడ్జ్) ఏం శ్యామ్ శ్రీ గురువారం తీర్పు చెప్పారు. కేసు వివరాలు ఇలా ఉన్నాయి. సున్నం రమాదేవి 2020 నవంబర్ 12న తన మైనర్ కూతురును తన భర్త షరీఫ్ లైంగికంగా వేధిస్తున్నాడని తనతో చెప్పడంతో, షాక్కు గురి అయ్యి షరీఫ్ ను నిలదీయగా తాగిన మైకంలో అలా చేయడానికి ప్రయత్నం చేశానని, క్షమించమని, మరల ఇంకోసారి చేయనని ప్రాదేయపడినాడు. ఈ విషయం బయటికి తెలిస్తే పరువు పోతుందని ఆగిందని, తదుపరి కూడా పాపను విపరీతంగా వేధించడంతో చంపేస్తానని బెదిరించడంతో, భద్రాచలం టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా ఎస్ ఐ వి వెంకటేశ్వరరావు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు అనంతరం, మహ్మద్ షరీఫ్ పై కోర్టులో చార్జీ దాఖలు చేశారు. కోర్టులో ఎనిమిది మంది సాక్షులను విచారించారు. నేరం రుజువు అయినదని కోర్టు భావించి సెక్షన్ 506 ఐపిసి ప్రకారం ఒక సంవత్సరం కఠిన కారగారి శిక్ష పదివేల రూపాయల జరిమానా, సెక్షన్ 8 ఆఫ్ పోక్సో ఆక్ట్ ప్రకారం నాలుగు సంవత్సరముల కఠిన కారాగార శిక్ష మరియు పదివేల రూపాయలు మొత్తము 20వేల రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. ప్రాసెక్యూషన్ ను అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ పివిడి లక్ష్మి నిర్వహించారు. లైజాన్ ఆఫీసర్ ఎం హరి గోపాల్, పి. ఎస్.భద్రాచలం టౌన్ కోర్టు ఏఎస్ఐ గంజి శశిధర్ సహకరించారు.

# అమరవీరులకు ఘన నివాళులు



**ఆళ్లపల్లి, జూన్ 22 (మనం న్యూస్):** మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రామారావు అధ్యక్షతన తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరవీరుల సంస్మరణ దినోత్సవం పురస్కరించుకొని అమరవీరులకు నివాళులు అర్పించి రెండు నిమిషములు మౌనం పాటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అణచివేతను హింసను లెక్కచేయకుండా విరోచితంగా పోరాడారు 1969 తొలి దశ పోరాటంలో వందలాది మంది ఉద్యమకారులు పోలీసులు కాల్పుల్లో నెలకొరిగారు అహింసాయుతంగా శాంతియుత పందాలో జరిగిన మలిదశ పోరాటంలో ఎంతోమంది యువతి యువకులు విద్యార్థులు పౌరులు ఆత్మ బలిదానాలు చేశారు ఏ జీవికైనా ప్రాణానికి మించినది మరేది లేదు అంతటి విలువైన తమ ప్రాణాలను స్వరాష్ట్ర సాధన కోసం సమర్పణం చేసిన అమరులు మనందరికీ చిరస్మనీయులు . వారి త్యాగఫలమే తెలంగాణ రాష్ట్రం అని అన్నారు ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రేస్ ఎల్లయ్య, కో ఆప్షన్ సభ్యులు ఎస్కే రహీం, తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి చేరాలి

## మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బానోత్ చంద్రావతి



**వైరా టౌన్, జూన్ 22 (మనం న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి చేరాలని, దేశంలోనే ఏ రాష్ట్రంలో అమలు చేయని ప్రజా రంజక సంక్షేమ పథకాలు తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో అమలవు తున్నాయని మాజీ ఎంఎల్ఏ బాణోత్ చంద్రావతి పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని లింగన్నపేట, విప్పలమడక గ్రామాల్లో ఆమె పర్యటించారు. తొలుత లింగన్నపేట గ్రామంలో రిటైర్డ్ నీటిపారుదల శాఖ ఉద్యోగి లస్కర్ , లింగన్నపేట సర్పంచ్ కొరకప్పు అనిత మామగారైన కొరకప్పు ఏసు దశదినకర్మకు హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం విప్పలమడక గ్రామంలో పర్యటించారు.

## సాయి అశ్విత్‌కు ఏసిపి సన్మానం



**వైరా టౌన్, జూన్ 22(మనం న్యూస్) :** వైరా పోలీస్ సబ్ డివిజన్ కార్యాలయంలో ఇటీవల సివిల్స్ ఫలితాల్లో 40 వ ర్యాంకు సాధించిన శాఖమూరి సాయి అశ్విత్ ను ఏసిపి రహమాన్ గురువారం సన్మానించారు. భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలను అధిరోహించా లని ఆకాంక్షించారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన డా.కోట రాంబాబు



**ఎర్రుపాలెం,జూన్22(మనం న్యూస్):** నియోజకవర్గంలోని పలు కుటుంబాలను డాక్టర్ కోటా రాంబాబు గురువారం పరామర్శించారు. ఎర్రుపాలెం మండలం మొలుగువాడు గ్రామంలో వెల్లంకి ఓలెమ్మ ఇటీవలే అకాల మరణం పొందగా వారి దశధిన కర్మకు హాజరై వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.అనంతరం బోనకల్ మండలం పెద్దబీరువల్లి గ్రామంలో యేసు ఇటీవలే అకాల మరణం పొందగా వారి దశధిన కర్మకు హాజరై వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారు వెంట ఎర్రగుంట రమేష్ తదితరు ముఖ్య నాయకులు ఉన్నారు.

## ఘనంగా అమరవీరుల సంస్మరణ దినోత్సవం



**ఎర్రుపాలెం, జూన్ 22 ( మనం న్యూస్):** తెలంగాణ అమరవీరుల సంస్మరణ దినోత్సవం లో భాగంగా తెలంగాణ సాధనలో అసువులు బాసిన అమర వీరులకు శ్రద్ధాంజలి ఘటించిన జడ్పీఎస్ ఎస్ మీనవోలు విద్యార్థులు, ఉపాధ్యాయులు. ప్రధానోపాధాయని షేక్. సాబిరా బేగం ఆధ్వర్యం లో జరిగిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎర్రుపాలెం మధిర మండలాల విద్యాశాఖ అధికారి వై ప్రభాకర్ మాట్లాడుతూ తెలంగాణ సాధన కోసం అనేకమంది అసువులు బాసారు. వారి త్యాగాల ఫలాలు మనమంతా నేడు అనుభవిస్తున్నాౌ. వారికి శ్రద్ధాంజలి ఘటించడం మన బాధ్యత. రాష్ట్ర వ్యాపితంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారని వారు తెలియజేశారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మీనవోలు, విద్యార్థులు క్రమశిక్షణ తో, శ్రద్ధగా ఈ కార్యక్రమంలో పాల్గొనడం అభినందనీయం అన్నారు. తెలంగాణ పోరాట చరిత్ర ను ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు వివరించారు. పదవ తరగతి పరీక్షల్లో అత్యధిక జిపిఎ సాధించి ఎర్రుపాలెం మండల ప్రభుత్వ పాఠశాలల్లో ప్రథమ స్థానం సాధించడం పట్ల ప్రధానోపాధాయిని, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులను విద్యాశాఖాధికారి అభినందించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు టి.రత్నమ్మ, జి. శ్రీనివాస్,పి. భూషన్ రాజు,వెంకటేశ్వర్లు, నాగేశ్వర్రావు,సువర్ణ, సాహెబ్ పాల్గొన్నారు.

## అమరవీరులకు ఘన నివాళి
### మునిసిపల్ చైర్ పర్సన్ మొండితోక లత



**మధిర,జూన్22(మనం న్యూస్):** దశాబ్ధి ఉత్సవాల్లో భాగంగా గురువారం అమరవీరుల దినోత్సవం సందర్భంగా తెలంగాణ తల్లి సెంటర్ లోని అమరవీరుల స్మారక స్థూపం వద్ద ఘన నివాళులు అర్పించిన అనంతరం మధిర మున్సిపల్ కార్యాలయం నందు మునిసిపల్ చైర్ పర్సన్ మొండితోక లత అధ్యక్షతన జరిగిన అమరవీరుల సంస్కరణ తీర్మానాన్ని ప్రవేశపెట్టి ఆమోదించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ విద్యాలత,2వార్డ్ కౌన్సిలర్ ఇక్బల్,8వార్డ్ కౌన్సిలర్ అప్పారావు,11వార్డ్ కౌన్సిలర్ మాధురి,19వార్డ్ కౌన్సిలర్ మాధవి,17వార్డ్ కౌన్సిలర్ మునుగోటి వెంకటేశ్వరావు ,18వార్డ్ కౌన్సిలర్ రజిని,16వార్డ్ కౌన్సిలర్ సులోచన,22వార్డ్ కౌన్సిలర్ గాంధీ గారు , మునిసిపల్ కమీషనర్ రమాదేవి, మునిసిపల్ ఆర్ ఐ, మేనేజర్, మునిసిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ఎమ్మెల్యే సండ్ర పర్యటన



**తల్లాడ, జూన్ 22(మనం న్యూస్) :** మండలంలో ఎంఎల్ఏ సండ్ర వెంకట వీరయ్య గురువారం పర్యటించారు. రామానుజవరం గ్రామనికి చెందిన నిమ్మకాయల నాగ శ్రీను ఇటీవల రోడ్డు ప్రమాదం లో మరణించాడు. గురువారం ఆయన దశదిన కార్యక్రమం కు ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య హాజరై, నాగశ్రీను చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు ముద్దునూరు గ్రామానికి చెందిన కుర్నవల్లి సొసైటీ డైరెక్టర్ దేవరపల్లి. నారాయణ గుండెపోటు తో మరణించారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య నారాయణ భౌతికకాయాన్ని సందర్శించి, పూల మాల వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమం లోబి. ఆర్. యస్ మండల అధ్యక్షులు రెడ్డం. వీరమోహన్ రెడ్డి, రైతు బంధు మండల అధ్యక్షులు దుగ్గిదేవర. వెంకటలాల్, సర్పంచ్ శీలం. కోటరెడ్డి, చింతల. రేణుక, అంబేద్కర్, రైతు స. సమితి గ్రామ అధ్యక్షులు కట్టా. రాము, పట్టణ అధ్యక్షులు జి. వి. ఆర్, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా అమర వీరుల సంస్మరణ దినోత్సవ వేడుకలు

**తిరుమలాయపాలెం, జూన్ 22 (మనం న్యూస్) :** తిరుమలాయపాలెం మండల పరిషత్ కార్యాలయంలో అమర వీరుల సంస్మరణ దినోత్సవాన్ని ఎంపీపీ బోడ మంగీలాల్ నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్మారక సభలో వారు మాట్లాడుతూ అమరవీరులు చేసిన త్యాగాలు చిరస్థాయిగా నిలిచిపోతాయని వారు చేసిన త్యాగాన్ని తెలంగాణ ప్రజలు ఎప్పటికీ మరిచిపోరాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బాణోత్ జయరాం నాయక్,ఎంపీఓ రాజేశ్వరి, ఎఓ సీతరాం రెడ్డి, రెవెన్యూ సీనియర్ ఆసిస్టేంట్ లక్ష్మణ్,జడ్పీటీసీ సభ్యులు బెల్లం శ్రీనివాస్, కోక్కిరేణి ఎంపీటీసీ సభ్యులు గుగ్గిళ్ల అంబేద్కర్, పైనంపల్లీ ఎంపీటీసీ సభ్యులు శంకర్,సీపీఎం మండల కార్యదర్శి కోమ్ము శ్రీను,విద్యార్థి నేత గుగులోత్ సురేష్, గిరిజన నేత గణేష్, పంచాయతీ కార్యదర్శులు,అంగన్వాడీ కార్యకర్తలు, మండల పరిశత్ సిబ్బందులు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రభుత్వంతోనే అమరులకు గుర్తింపు
### – ఎంపిపి శకుంతల

**కారేపల్లి, జూన్ 22 (మనం న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారులందరికీ ఉచిత స్థానం కల్పించిందని ఎంపీపీ మాలోత్ శకుంతల అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గురువారం సంస్మరణ కార్యక్రమాన్ని మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించారు. అమరుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఎంపిపి మాట్లాడుతూ ఎందరో అమరుల త్యాగాలతో ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో వారి ఆశయాల సాధన దిశగా ముఖ్యమంత్రి కేసీఆర్ పాలన సాగిస్తున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఏ కార్యక్రమం జరిగినా అమరులను స్మరించుకునే సంప్రదాయాన్ని ప్రతి ఒక్కరికి కెసిఆర్ అలవాటుగా చేశారన్నారు. అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న కేసీఆర్ను మరొకసారి ప్రజలందరూ ఆశీర్వదించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రావూరి శ్రీనివాసరావు, తహశీల్దార్ తూమాటి శ్రీనివాసరావు, ఎంపీడీవో ఎం చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు





## సీసీ రోడ్డు నిర్మాణానికి ఎంపిపి శంకుస్థాపన

**తల్లాడ, జూన్ 22,( మనం న్యూస్):** తల్లాడ మండలం బాలపేట గ్రామంలో గౌరవ సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య సహకారంతో ఎస్డిఎఫ్ నిధుల నుండి సుమారు నాలుగు లక్షల రూపాయల వ్యయంతో 70 మీటర్ల పొడవుతో సీసీ రోడ్డు నిర్మాణంకు గురువారం ఉదయం ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు శంకుస్థాపన చేశారు..అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ సిసి రోడ్డు నిర్మాణం గొడ్ల వెంకటేశ్వర్లు ఇంటి నుండి ఆర్ అండ్ బి రోడ్డు వరకు జరగనున్నట్లు ఆయన తెలియజేశారు ఇప్పటికే గ్రామంలో 90 శాతం రోడ్లు శాసనసభ్యులు వెంకట వీరయ్య సహకారంతో నిర్మించుకున్నట్లు ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కోసూరి వెంకట నరసింహారావు, ఉప సర్పంచ్ పూర్ణకంటి వెంకటేశ్వరరావు,వార్డు మెంబర్ గొడ్ల వీరబాబు, గ్రామ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు పులి కృష్ణయ్య,రైతు సమన్వయ సమితి డైరెక్టర్ పడాల శ్రీనివాసరావు, మాజీ వార్డ్ మెంబర్ గొడ్ల వెంకటేశ్వర్లు,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సుంకర రోశయ్య,నంద్యాల పుల్లయ్య పంచాయతీ కార్యదర్శి మహేష్, నరసింహారావు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ అమరవీరులకు సర్పంచ్ మారెళ్ల మమత నివాళి

**తల్లాడ, జూన్ 22 ,(మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవ వేడుకల్లో భాగంగా గురువారం అమరవీరుల సంస్కరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని, అన్నారుగూడెం గ్రామ సర్పంచ్ మారెళ్ళ మమత ఆధ్వర్యంలో అమరవీరులకు ఘనంగా నివాళులర్పించి మౌనం పాటించారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో భాగంగా అమరవీరుల త్యాగాన్ని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేశారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ సిబ్బంది సర్పంచ్ మమత- దంపతులను, సెక్రటరీ వేణును ఘనంగా శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో, సర్పంచ్ మారెళ్ళ మమత ఉప సర్పంచ్ గోవిందు భాగ్యమ్మ సెక్రటరీ వేణు, వైద్యాధికారి గోపి, విడీసీ చైర్మన్ మారెళ్ళ మల్లికార్జునరావు మాజీ ఎంపీటీసీ తాళ్ల జోసెఫ్, అంగన్వాడి టీచర్లు ఆయాలు, గ్రామపంచాయతీ సిబ్బంది,వివిధ పార్టీల నాయకులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అమరుల త్యాగ ఫలమే తెలంగాణ

- నీళ్లు, నిధులు, నియామకాల కోసం బలిదానాలు
- కేసీఆర్ నేతృత్వంలో పోరాడి రాష్ట్రం తెచ్చుకున్నాం..
- డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్



**మరిపెడ, జూన్ 22(మనం న్యూస్):** మలి దశ ఉద్యమానికి తొలి కాగడ శ్రీకాంతా చారి, ఆయన బలిదానంతో ఉవ్వెత్తున ఎగసిన ఉద్యమం అంచెలంచెలుగా సకల జనుల సమ్మెగా మారి కేసీఆర్ దిశా నిర్ధేశంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైందని డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు. గురువారం ఆయనమ మరిపెడ మునిసిపల్ కేంద్రంలోని ఆర్అండ్ బీ అతిథి గృహం వద్ద అమరులకు నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పరాయి పాలనలో దగా పడ్డ తెలంగాణను విముక్తి గావించేందుకు ఎందరో బలిదానాలు చేశారని, వారి త్యాగ ఫలంతోనే నేడు తెలంగాణ ఏర్పాటైందన్నారు. నీళ్లు, నిధులు, నియామకాల కోసం కేసీఆర్ చేపట్టిన దీక్షతో తెలంగాణ ప్రాంతానికి జరుగుతున్న అన్యాయాన్ని సహించలేక కేంద్రం పట్టించుకోక 4కోట్ల ప్రజల ఆకాంక్షను నేరవేర్చేందుకు.. దేశానికి తెలంగాణ ప్రాంత ఆవశ్యకతను తెలిపేందుకు వారికి వారే మండే కాగడలయ్యారన్నారు. తెలంగాణ బలిదానాలతో యావత్ దేశం చలించి పార్లమెంట్ సాక్షిగా రాష్ట్రాన్ని ప్రకటించేలా చేసిన వారి త్యాగాలు చరిత్రలో చిరస్మరణీయమన్నారు. నేడు ప్రత్యేక తెలంగాణాలో నీళ్లు తెచ్చుకున్నం.. నిధులు తెచ్చుకున్నం.. నియామకాలు చేపడుతున్నామని, కేసీఆర్ హయాంలో అన్ని వర్గాల వారికి మేలు జరుగుతుందన్నారు. మద్య దళారీ వ్యవస్తను రద్దుచేసి ప్రజలకు నేరుగా ఫలాలు అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు కుడితి మహేందర్ రెడ్డి, మునిసిపల్ చైర్ పర్సన్ గుగులోత్ సింధూర రవి, ఎంపీపీ గుగులోత్ అరుణ రాంబాబు, జడ్పీటీసీ తేజావత్ శారదా రవీందర్, వైస్ చైర్మెన్ బుచ్చిరెడ్డి,కౌన్సిలర్లు శ్రీను, రేఖ లలితా వెంకటేశ్వర్లు, మాచర్ల స్రవంతి భద్రయ్య, పానుగోతు సుజాత వెంకన్న, బోడ పద్మ కోటేష్, ఊరుగొండ శ్రీనివాస్, కిషన్, వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి, హతిరాం, ఎడెల్లి పరశురాములు, బయ్య భిక్షం, గంధసిరి ఉపేంద్ర లింగమూర్తి, కౌసల్య గణేష్, తహసీల్దార్ పిల్లి రాంప్రసాద్, ఎంపీడీవో కేలోత్ ధన్సింగ్, మున్సిపల్ కమిషనర్ రాజు, మునిసిపల్ సిబ్బంది, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వచ్చే ఎన్నికల్లో కాంగ్రెదే విజయం

- అధికారంలోకి రాగానే రుణమాఫీ పై తొలి సంతకం
- పేద కుటుంబాల ఇంటి నిర్మాణానికి రూ.5లక్షలు
- కాంగ్రెస్ డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జి రాంచంద్రునాయక్



**మరిపెడ, జూన్ 22(మనం న్యూస్):** రాష్ట్రంలో యువత ఉద్యోగాలు లేక ఇబ్బందులు పడుతుంటే దశాబ్ధి ఉత్సవాలు చేయటం ఏమిటని, బీఆర్ఎస్ ప్రభుత్వానికి కాలం చెల్లిందని వచ్చె ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధిస్తుందని కాంగ్రెస్ డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జి డా. జాటోత్ రాంచంద్రునాయక్ అన్నారు. గురువారం ఆయన మరిపెడ మండల కేంద్రంలో పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి పిలుపు మేరకు దగా ఉత్సవాల పేరుతో కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ చేసి కార్గిల్ సెంటర్ నుంచి రాజీవ్ గాంధీ బొమ్మ మీదుగా స్థానిక ఆర్ అండ్ బీ అతిథి గృహం వద్దకు చేరుకుని ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో నియంత పాలనతో ప్రజలు విసుగెత్తిపోయారని, కనీసం తెలంగాణ కోసం ఆత్మబలిదానాలు చేసిన అమరులకు కూడా పూర్తి స్థాయిలో ఆదుకోలేని అసమర్ధ ప్రభుత్వమన్నారు. వచ్చె ఎన్నికల్లో కాంగ్రెస్ విజయడంకా మోగిస్తుందని కాంగ్రెస్ అధికారంలోకి రాగానే తొలి సంతకం రైతు రుణమాఫీ పైనే చేస్తామన్నారు. అదే విధంగా నిరుపేదలకు ఇల్లు నిర్మించుకునేందుకు రూ.5లక్షలు చేయూతనందిస్తామన్నారు. ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని, అన్ని వర్గాల వారికి సముచిత స్థానం కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలోఅబ్జర్వర్ రేణుక, ధనలక్ష్మి ,డోర్నకల్ మండల ప్రెసిడెంట్ బత్తుల శ్రీను, దంతాలపల్లి మండల ప్రెసిడెంట్ గుగులోతు బట్టు నాయక్, నర్సింహులపేట మండల అధ్యక్షులు జినకల రమేష్ , చిన్నగుడురు వెంకటేశ్వర్లు, సీరోల్ కర్ణకర్ రెడ్డి,మరిపెడ టౌన్ అధ్యక్షులు తాజుద్దీన్, జిల్లా డీసీసీ మెంబర్ కషం శేకర్, వెంటేశ్వర్లు, బ్లాక్ ప్రెసిడెంట్ రాజశేఖర్, యూత్ బ్లాక్ నరేష్, మండల నాయకులు పెండ్లి శ్రీనివాస్ రెడ్డి, భూక్యా కృష్ణ నాయక్ , గుగులోతూ రవి నాయక్ , అజ్మీరా శ్రీను , టౌన్ యూత్ అధ్యక్షులు నరసింహారెడ్డి , రఘునందన్ రెడ్డి, ఐలమల్లు , రాజు, గౌతమ్, రాజేష్,తదితరులు పాల్గొన్నారు.

## డోర్నకల్ నూతన సిఐని కలిసిన మండల నాయకులు



**డోర్నకల్, జూన్ 22 (మనంన్యూస్) :** డోర్నకల్ నూతన సీఐ గా బాధ్యతలు స్వీకరించిన బంధం ఉపేంద్ర రావు ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించిన డోర్నకల్ మండల నాయకులు వెన్నారం గ్రామ సర్పంచ్ బోయినపల్లి వెంకన్న, తోడేళ్ళ గూడెం గ్రామ సర్పంచ్ పగడాల అంజయ్య, మాజీ ఎంపీపీ మేకపోతుల శ్రీనివాస్ డోర్నకల్ మీడియా మిత్రులు,గండి సీతారాములు గౌడ్,రత్నావత్ చంద్రకాంత్ బోయినపల్లి ఉపేందర్ ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. గ్రామాలలో తండాలలో అసాంఘిక కార్యక్రమాలు ,దొంగతనాలు, పేకాట, చట్టరహితమైన చర్యలు, శాంతి భద్రతలకు విఘాతం కలిగిచ్చే విషయాల పై తమతో సహకరించాలని ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరిగిన తమకు ముందుగా సమాచారం ఇవ్వాలని సీఐ తెలియజేశారు.

# మనం మహబూబాబాద్

## ఎంపిపిపై యువకుల దాడి.......

### దాడికి పాల్పడిన 16 మందిపై కేసు నమోదు చేసిన ఎస్ఐ



**గార్ల జూన్ 22(మనం న్యూస్):** గార్ల మండల ఎంపిపి మూడు శివాజీ చౌహాన్ పై దాడి ఘటనలో 16 మందిపై కేసు నమోదు చేసినట్లు గార్ల ఎస్ఐ బానోత్ వెంకన్న అన్నారు.ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం బుధవారం రాత్రి కారులో డిజీల్ కొట్టించుకోవాడనికి తిర్లాపురం పెట్రోలు బంక్ వద్ద జరిగిన చిన్న సంఘటనను మనుసులో పెట్టుకొని గురువారం మండల కేంద్రంలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా స్థానిక నెహ్రూ సెంటర్ లోగల అమరవీరుల స్థూపం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొంటున్న ఎంపిపి మూడు శివాజీ చౌహాన్ పై గంగావతి రామ్ సింగ్ గంగావతి చిట్టిబాబు గంగావతి పర్తియా తో పాటు మరో 13 మంది యువకులు ఒక్కసారిగా దాడి చేశారని ఈ దాడిలోఎంపీపీ శివాజీకి చాతిలో పొట్టపై వీపిపై గాయాలయి ప్రభుత్వ దావకానాలో చికిత్స పొంది ప్రథమ చికిత్స అనంతరం ఖమ్మం ప్రైవేట్ ఆసుపత్రికి తరలి వెళ్లారు. ఎంపీపీ ఫిర్యాదు మేరకు గంగావతి రామ్ సింగ్ గంగావతి చిట్టిబాబు గంగావతి పర్తియా తో పాటు మరో 13 మందిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై వెంకన్న తెలిపారు. విషయం తెలుసుకున్న గార్ల బయ్యారం సీఐ బాలాజీ సంఘటన స్థలాన్ని పరిశీలించి విషయం తెలుసుకున్నారు. అలాగే ఎంపీపీ పై దాడి జరిగినట్లు తెలుసుకున్న ఇల్లందు మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ హరిసింగ్ నాయక్ వెంటనే గార్ల ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని ఎంపీపీ మూడు శివాజీని పరామర్శించారు.




## దశాబ్ధి తెలంగాణలో పేదవాడికి ఇండ్ల స్థలం ఇవ్వలేని అసమర్ధ ప్రభుత్వం

### సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి

**డోర్నకల్, జూన్ 22 (మనంన్యూస్ ) :** దశాబ్ధి ఉత్సవాల పేరుతో హంగామా చేస్తున్న ప్రభుత్వం కనీసం పేదవాడికి సెంటు భూమి ఇవ్వలేని అసమర్ధచేతగాని ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. సిపిఐ డోర్నకల్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సుభాష్ సెంటర్ నుండి తాసిల్దార్ కార్యాలయం వరకు ప్రదర్శన నిర్వహించి ధర్నా చేపట్టి ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ పేదవాడికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తానని అధికారంలోకి వచ్చిన కేసీఆర్ ప్రభుత్వం డబుల్ బెడ్రూంలో మాట దేవుడెరుగు కనీసం పేదవాడికి సెంటు భూమి ఇళ్ల స్థలాలకు పంచిన దాఖలా లేదని ఇళ్ల స్థలాల కోసం పేదవాడు అనేక సంవత్సరాలుగా నిరీక్షణ చేస్తున్నప్పటికీ ప్రభుత్వం పెడచెవిన పెడుతూ పేదలను మోసం చేస్తున్నారని ప్రభుత్వ భూములను పాలక పార్టీ పెద్దలు కాజేసిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తూ పేదవాడు ఇండ్ల స్థలాల కోసం గుడిసెలు వేస్తే అధికారులు జులుం ప్రదర్శించడాన్ని ఆపి, పేదవాడికి ప్రభుత్వ భూములు పంచాలని, ప్రభుత్వ భూమి లేని దగ్గర కొనుగోలు చేసి పేదవాడికి 100 గజాల ఇంటి స్థలం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇంటి స్థలాల కోసం లబ్ధిదారుల జాబితాతో కూడిన వినతి పత్రాన్ని తహసిల్దార్ స్వాతి బిందు గారికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నెల్లూరు నాగేశ్వరరావు, పోగుల శ్రీనివాస్ గౌడ్ ,కే ప్రబేష్ , జన్ని స్వామి ,రాంజీ ,నాగేల్లి రవి ,మల్లికార్జున్ ,బిక్షపతి, లాల్ కుమార్ బాలకృష్ణ శ్రీనివాస్ జయమ్మ అన్నపూర్ణ కల్పన హిమబిందు రేణుక అమరావతి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.